**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది : 12.05.2024 సమయం : 1810 గంటలు**

**ముఖ్యాంశాలు**

**1.తెలంగాణలో రేపు జరిగే లోక్ సభ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.**

**2.పోలింగ్ సిబ్బంది ఈవీఎంలు, ఇతర సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు.**

**3.పోలింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్టు, డీజీపీ రవి గుప్తా వెల్లడించారు.**

**4.రాష్ట్రంలో 17 లోక్ సభ స్థానాల్లో 525 మందికి పైగా అభ్యర్థులు పోటీల్లో ఉన్నారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీల మధ్య ముక్కోణపు పోటీ నెలకొంది.**

**5.హైదరాబాద్ సహా తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈ సాయంత్రం ఒక మాదిరినుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది.**

లీడ్ పోలింగ్

-రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. రేపు ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ జరుగుతుంది. వామపక్ష తీవ్రవాద ప్రాబల్యమున్న 5 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని 13 అసెంబ్లీ సెగ్మెంట్లలో సాయంత్రం 4 గంటల వరకు, మిగతా 106 శాసనసభ నియోజకవర్గాల పరిధిలో సాయంత్రం 6 వరకు పోలింగ్ కొనసాగుతుంది. శాసనసభ ఉప ఎన్నిక జరిగే సికింద్రాబాద్

కంటోన్మెంట్ లో కూడా రేపు పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుంది.వామపక్ష ప్రాబల్యం ఉన్నఆదిలాబాద్ లోక్ సభ నియోజకవర్గంలోని సిర్పూర్, ఆసిఫాబాద్ సెగ్మెంట్లలో, పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గంలోని చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల , మంథని సెగ్మెంట్లలో, వరంగల్ స్థానంలోని గోపాలపల్లి సెగ్మెంట్ లో మహబూబాబాద్ స్థానంలోని ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం సెగ్మెంట్లలో, ఖమ్మం పరిధిలోని కొత్తగూడ, అశ్వారావు పేట్ సెగ్మెంట్లలో సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగుస్తుంది.

పోలింగ్ సిబ్బంది ఈవీఎంలు, ఇతర పోలింగ్ సామాగ్రితో తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకున్నారు. రాష్ట వ్యాప్తంగా 35 వేల 809పోలింగ్ కేంద్రాల్ని ఏర్పాటు చేశారు. పోలింగ్ శాతాన్ని పెంచే చర్యల్లో భాగంగా..మారుమూల ప్రాంతాలు, తండాల్లో ఎన్నికల సంఘం ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. వివిధ జిల్లాల ఎన్నికల అధికారులు, ఎన్నికల సామాగ్రి పంపిణీని పర్యవేక్షించారు. ప్రజలు ఎన్నికల సంఘం నిర్దేశించిన గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక గుర్తింపుతో స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.బందోబస్తులో ఉన్న పోలీసులతో కలిపి  సుమారు 2 లక్షల 94 వేల మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉన్నారు. రాష్ట వ్యాప్తంగా మొత్తం 3 కోట్ల 32 లక్షల 32వేల మంది తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రంలో 525 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. సికింద్రాబాద్ స్థానంలో అత్యధికంగా 45 మంది, ఆదిలాబాద్ స్థానాల్లో అత్యల్పంగా 12 మంది పోటీపడుతున్నారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ 9

స్థానాల్లో, బీజేపీ 4 స్థానాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ 3 స్థానాల్లో గెలవగా.. ఎంఐఎం ఒక్కస్థానాన్ని నిలబెట్టుకుంది.

--(DESK)

మంచిర్యాల(బైట్)

-మంచిర్యాల జిల్లాల్లో పోలింగ్ సమయంలో గోదావరి, ప్రాణహిత తీరంవెంబడి డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంటుందని రామగుండం పోలీసు కమిషనర్ శ్రీనివాస్ ఆకాశవాణికి తెలిపారు.

--బైట్

--పీటీసీ, మంచిర్యాల

పోలింగ్ వరంగల్(బైట్)

-వరంగల్ లోక్ సభ నియోజకవర్గంలో 98 శాతానికి పైగా ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి అయిందని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో పోలింగ్ 4 గంటలకు ముగుస్తుందని కలెక్టర్ ఆకాశవాణికి చెప్పారు.

--బైట్

--పీటీసీ, వరంగల్

ఆదిలాబాద్

-ఆదిలాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో సమస్యాత్మక, తీవ్రవాద ప్రభావం ఉన్న ప్రాంతాల్లో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా చెప్పారు. ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ..

బైట్

--పీటీసీ,

SECURITY

-రేపు పోలింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. సుమారు 65 వేల మంది రాష్ట్ర పోలీసులతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన 20 వేల మందిని బందోబస్తులో నియమించారు. సున్నితమైన ప్రాంతాల్లో 160 కంపెనీల సాయుధ పోలీసు బలగాలను మోహరించారు. పోలింగ్ పూర్తి అయ్యే వరకు రాష్ట్రంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. బల్క్ ఎంఎస్ఎస్ లపై నిషేధం కొనసాగుతుంది.

--MSL

**KEY CANDIDATES**

-కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికార పార్టీ కాంగ్రెస్ తో పాటు భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు పోటీలో ఉండటంతో రాష్ట్రంలో పలుచోట్ల త్రిముఖ పోటీ నెలకొని ఉంది. బీఎస్పీ 15 చోట్ల పోటీ చేస్తుండగా..ఎంఐఎం ఒక నియోజకవర్గంలో పోటీలో ఉంది. వివిధ పార్టీల మధ్య లాంఛనంగా ఎటువంటి

పొత్తు లేనప్పటికీ వామపక్షాలు కాంగ్రెస్ ను బలపరుస్తున్నాయి. భువనగిరిలో సీపీఐ(ఎం) స్నేహపూర్వక పోటీలో ఉంది. కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి బీజేపీ నుంచి మరోసారి ఎన్నిక కావడం కోసం ప్రయత్నిస్తుండటం, ప్రస్తుత శాసనసభ్యుడు దానం నాగేందర్ కాంగ్రెస్ తరఫున, పద్మారావ్ గౌడ్ బీఆర్ఎస్ తరఫున పోటీ చేస్తుండటంతో సికింద్రాబాద్ పైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. అసదుద్దీన్ ఒవైసీ ఎంఐఎం పక్షాన ఐదోసారి పోటీపడుతుండగా..బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత విజయం కోసం అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. బీజేపీకి చెందిన మరో ప్రముఖ నాయకుడు ఈటెల రాజేందర్ మల్కాజిగిరి లోక్ సభ స్థానం నుంచి పోటీ చేస్తుండగా..కాంగ్రెస్ నుంచి సునీత మహేందర్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ నుంచి పోటీలో ఉన్నారు. బీజేపీ ప్రధాన కార్యదర్శి ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ కరీంనగర్ నుంచి పోటీ చేస్తుండగా..బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బి.వినోద్ కుమార్, కాంగ్రెస్ అభ్యర్థి వి.రాజేందర్ రావు ఆయనతో పోటీ పడుతున్నారు. జహీరాబాద్ నుంచి రెండుస్లారు ఎంపీగా గెల్చిన బీబీ పాటిల్ మూడోసారి పోటీ చేస్తున్నారు. గతంలో బీఆర్ఎస్ నుంచి విజయం సాధించిన ఆయన ఈ సారి బీజేపీ తరఫున పోటీ చేస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా గాలి అనిల్ కుమార్, కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎంపీ సురేష్ షేట్కార్ జహీరాబాద్ నుంచి పోటీలో ఉన్నారు. నిజామాబాద్ ప్రస్తుత లోక్ సభ సభ్యుడు అరవింద్ కుమార్ మళ్లీ పోటీ చేస్తున్నారు. చేవెళ్ల నుంచి మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి , ప్రస్తుత ఎంపీ రంజిత్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి కాసాని జ్ఞానేశ్వర్ పోటీ పడుతున్నారు. మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు బీజేపీ తరఫున మెదక్ స్థానంలోనూ బీజేపీ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మహబూబ్ నగర్ నుంచి పోటీ చేస్తున్నారు. మాజీ ఎంపీ మల్లురవి కాంగ్రెస్ తరఫున నాగర్

కర్నూలు నుంచి, కె.రఘువీర్ నల్లగొండ నుంచి  కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్నారు. బీజేపీ పక్షాన డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ భువనగిరి నుంచి పోటీ చేస్తుండగా..ఎండీ జహంగిర్ సీపీఎం నుంచి స్నేహపూర్వక పోటీలో ఉన్నారు. వరంగల్ లోక్ సభ స్థానం నుంచి ప్రధాన పక్షాలకు చెందిన ముగ్గురు అభ్యర్థులు మొదటిసారిగా రంగంలోకి దిగినవారే. బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నాయకుడు నామా నాగేశ్వర్ రావు ఖమ్మం నుంచి పోటీలో ఉన్నారు. రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తరపున పెద్దపల్లి నుంచి పోటీ చేస్తున్నారు.

**--MSL**

GHMC ARRANGEMENTS

-హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్ సభ స్థానాల్లోనూ, శాసనసభ ఉప ఎన్నిక జరిగే కంటోన్మెంట్ స్థానంలోనూ రేపటి పోలింగ్ ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఎన్నికల సామాగ్రితో సిబ్బంది తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకున్నారు. చార్మినార్, యాకత్ పుర సెగ్మెంట్లకు సంబంధించిన ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లోని పంపిణీ కేంద్రాన్ని ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్ తనిఖీ చేశారు.

-MSL

RAIN

- హైదరాబాద్ సహా తెలంగాణలోని  పలు జిల్లాల్లో ఈ సాయంత్రం ఒక మాదిరి నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

హైదరాబాద్ లో వర్షంతో పాటు గాలులు కూడా వీయవచ్చునని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ అధికారులు సూచించారు. అవసరమైతే టోల్ ఫ్రీ నంబరు- 040 2111411కు గాని, 9000113667 కు గాని ఫోన్ చేయవచ్చు. తెలంగాణ వ్యాప్తంగా రేపు కూడా భారీ వర్షం కురవచ్చునని వాతావరణ కేంద్రం తెలిపింది.

--DESK

**WOMEN POLLING STATIONS**

-వరంగల్ లోక్ సభ నియోజకవర్గంలో పోలింగ్ శాతం పెంచే లక్ష్యంతో ఎన్నికల సంఘం పలుచోట్ల మహిళా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది.

**--PTC,WGL**

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 12th MAY, 2024**
**JNR:**

**MGL**

**PAGE NO: 01**

## HEADLINES

1. All arrangements have been completed for tomorrow Loksabha election in Telangana
2. The Polling personnel with EVM's and other polling material have already reached their respective polling stations.

3. DGP said that tight security arrangements have been made to prevent any untoward incidents during polling.
4. As many as 525 candidates are in the fray for all 17 seats which is witness a 3 corned contest among ruling congress and opposition BRS and BJP.
5. Moderate heavy rain is likely to occur in Hyderabad and other districts in Telangana this evening..

**Key Candidates**: The ruling party at the Centre BJP, ruling party in the state Congress and the BRS are among major parties who are in the contest and are in triangular fight at most places in tomorrow polls. BSP is in contest in 15 seats while MIM is in one seat. Though there was no formal alliance among the parties, left parties extended support to the Congress while CPIM is in friendly contest in Bhongir. All eyes are on Secunderabad and Hyderabad as Union Tourism Minister G Kishan Reddy seeking re-election from the Lushkar seat where two more sitting MLAs Danam Nagender from Congress and Padmarao Goud from BRS are in contest. Asaduddin of MIM is seeking fifth consecutive election from Hyderabad. And BJP's Kompella Madhavi Lata is making all out efforts to wrest the seat for BJP. Another prominent BJP leader seeking election to the Lok Sabha from Malkajgiri is Eetela Rajender where Congress fielded Sunita Mahender Reddy and BRS' R Lakshma

Reddy is also in the fray. BJP General Secretary and Sitting MP from karimanagar Bandi Sanjay seeking re-election from the seat while senior leader from BRS B Vinod Kumar and V Rajender Rao from Congress are confronting him. A two time MP from Zaheerabad BB Patil is seeking a third time in a row from his home seat. He switched to BJP from the BRS just before elections. Gali Anil Kumar of BRS and former MP Suresh Shetkar of Congress also in the fray at Zaheerabad. Sitting BJP MP from Nizamabad Arvind Kumar is seeking re-election while former MP Konda Vsihweswar Reddy and sitting Ranjit Reddy are in Chevella while Jnaneswar of BRS also contesting. Former MLA Raghunandan Rao BJP, from Medak, BJP vice president DK Aruna from Mahaboobnagar, former MP Mallu Ravi of the Congress from Nagarkurnool and K Raghuveer of the Congress from Nalgonda, Dr Boora Narsaiah goud of BJP from Bhongir are in the fray while CPIM candidate md Jahangir is in friendly contest. First timers for the Lok Sabha election from all major parties are in the fray in Warangal. BRS Lok Sabha floor leader Namanageswar Rao is seeking re-election from Khammam. Former State Minister Koppula Easwar of BRS is seeking election from Peddapalle. ----MSL---29

**02**

**WOMEN POLLING STATIONS**: The Election commission has setup women polling stations in Warangal Loksabha constituency with an aim to increase the voting percentage of women. The staffs on duty at these polling stations are also women. In Warangal city women polling stations have been setup at Kothawada Golden Oak School, Mandi Bazaar Kiddy Kook School, Urse Government aided Sri Venkateshwara School, Sambhunipeta GHHS and Girmajipet. These polling stations will be beautified with flowers and mango orchards. There are a total of 18 Lakh 24 thousand 466 voters in Warangal parliamentary constituency of which 9 Lakh 28 thousand 648 are women. PTC WGL---9

**CROWD**: Busses and trains are crowded with people who have left Hyderabad to cast their votes from Hyderabad to their native places in Telangana and Andhra Pradesh. Mahatma Gandhi Bus station in Hyderabad has become crowded with passengers. Though road Transport Corporation of two Telugu stations has putting additional busses, commuters are in finding it difficult to find seats. Taking this has an opportunity private travellers are charging double the bus fares. The roads in Hyderabad city have become deserted has a large number of people from the city had left to their native places to cast their votes.  DESK---8

**HOLIDAY**: The Government has announced a paid holiday tomorrow in view of polling for Loksabha. The Government warned that action will be taken if the private companies don't give paid holiday to their employees. Meanwhile, CPM urged the Chief Election Officer to enforce the decision to provide a paid holiday to workers in Telangana in various shifts across all industries. A CPM delegation met Telangana CEO Vikas Raj and submitted a letter to this effect. DESK--7

**03**

**LEAD POLL**: All arrangements have been completed for tomorrow's Loksabha elections in Telangana. Polling in 17 Loksabha constituencies will begin at 7 am tomorrow. Polling will continue till 4 pm in the 13 assembly segments where left wing extremism is predominant and the remaining 106 assembly segments polling will continue till 6 pm. polling for the Secunderabad cantonment assembly by election will also be held tomorrow. The polling personnel with EVM's and other polling material have already reached their respective polling stations by this evening. A total of 35,809 polling stations have been set up across the state. As part of the measures to increase the voting percentage the election commission also set up auxiliary polling stations in remote areas and thandas. Returning officers in all the districts supervised the distribution process of election material. The Election Commission has

asked people to go to polling booths with any one of the identity cards approved by the Election Commission and exercise their right to vote freely. A total of 2.94 lakh personnel including nearly lakh security personnel will be on poll duty. As many as 525 candidates are in the fray for all Loksabha seats which is witnessing a 3 cornered contest among ruling congress and opposition BRS and BJP.  Secunderabad constituency has a maximum no. of candidates 45 and lowest 12 candidates in Adilabad ST constituency. In the 201 election BRS has 9 seats while BJP has bagged 4 seats. Congress could win 3 seats, while MIM retained a lone seat. DESK-21

**AP**: In Andhra Pradesh also elaborate arrangements were made by election commission for tomorrows polling Loksabha and assembly polling. Polling will be held for 25 Loksabha seats and 175 assembly seats. The Ruling YSR Party is contesting all the seats on its own. Telugu Desam Party, Janasena and BJP are contesting together as an alliance. This is the third election after the bifurcation of united Andhra Pradesh. DESK—6

**GHMC-Arrangements:** Polling arrangements were completed in Hyderabad and Secunderabad loksabha constituencies and also for by poll in Secunderabad cantonment The Polling personnel along with material had already left to their respective polling stations. Telangana Chief Electoral Officer Vikas Raj along with Hyderabad Election Office Ronald Rose

inspected the Distribution and Reception centres at Exhibition Grounds relating to Charminar and Yakutpura segments. About 46 lakh electors are likely to utilise their franchise at 3986 polling stations in Hyderabad and Secudnerabad Lok Sabha constituencies in Hyderabad tomorrow. To encourage voters to come to polling stations, the authorities also set up model polling stations and women, Divyang and manned polling stations in large numbers. ---MSL---11

**ADD POLLING**: A Total of 3 Crore 32 Lakh 32 Thousand voters are eligible to exercise their franchise across the State.

**SECURITY**: Tight security arrangements have been made to prevent any untoward incidents during polling tomorrow. Around 65 thousand police and other informed personnel from the state and 20 thousand people from other state have been deployed. 160 companies of armed forces have also been deployed in sensitive areas. Section 144 will remain enforce across the state till end of polling. The ban on bulk SMS related election will continue. MSL-6

**ADD Suitability to Polling Item**: Polling will be ended at 4 pm in Sirpur and Asifabad assembly segments under Adilabad parliamentary constituency, Chennur, Bellampally, Manchberial, Manthani in Peddapalli Loksabha constituency, Gopalapally segments of Warangal constituency, Mulugu Penapaka, Yellandhu, Badrachalam in Mahabubabad constituency,

Kothaguda, Aswaraopet assembly segments of Khammam as segments were identified as left wing naxal affected. DESK ---

**RAIN:** Hyderabad met office said that rain will occur this evening in several districts in Telangana. Rain with gusty winds will occur at Hyderabad also. GHMC officials advised people to be alert, GHMC also suggested people to avail toll free numbers 040-2111411, 9000113667 for any inconvenience due to rain. Met office also issued heavy rain warning for tomorrow across Telangana. DESK-5